


"హల్లో సార్!" అన్నాడు గోవిందురెడ్డి పలకరింపుగా.

"హలో! బాగున్నారా?" అన్నాను నవ్వుతూ.

"జీతాలొచ్చాయిగా ఓ రెండొందలుంటే ఇవ్వండి. పది రోజులలో తిరిగిస్తానన్నాడు.

నా కాశ్చర్యమేసింది. చేబదులు ఇచ్చి పుచ్చుకునేంత స్నేహం కాదు మాది. మా ఆఫీసులో పనిచేసే వాళ్ల ద్వారా పరిచయం. అంతే! కాదనక రెండొందలుంటే జేబులోంచి తీసిచ్చాను.

గోవిందురెడ్డి ఇలా నాలాంటి బ్రహ్మచారి ఉద్యోగులతో పరిచయం పెంచుకుని వంద, రెండొందలు తీసుకుని నమ్మకంగా తిరిగిస్తుంటాడని వాళ్ళ, వీళ్ల నోట ద్వారా విన్నాను.

నా వద్ద కూడా గోవిందురెడ్డి అప్పుడప్పుడు డబ్బు తీసుకోవడం, తిరిగి ఇచ్చెయ్యడం జరుగుతోంది.

తరువాత మా ఆఫీసు ప్యూన్ చెప్పగా తెలిసింది- గోవిందురెడ్డి అసలు రూపం. ఆ డబ్బుతో పది రూపాయిల వడ్డీ వసూలుచేస్తాడని.

నేనూ ఓ రోజు అవసరమై వెయ్యి రూపాలడిగాను గోవిందురెడ్డిని. పది రూపాయిల వడ్డీతో అతి కష్టం మీద ఇచ్చాడు. అవసరం నాది కనుక తీసుకోక తప్పలేదు. గోవిందురెడ్డికి ఎలా అయినా బుద్ధి చెప్పాలని నిశ్చయించుకున్నాను.


నేను ట్రాన్స్‌ఫర్ మీద వైజాగ్ వెడుతూ అందరికీ హైదరాబాద్ అడ్రసిచ్చి వెళ్లాను. గోవిందురెడ్డి గ్రరుస హైదరాబాద్ వెళ్లి అక్కడి నుంచి డైరెక్ట్ చేయబడి నన్ను వైజాగ్‌లో కలిశాడు.

"ఏందుకండి! మీరింత దూరం రావడం. నేను ఎం.ఓ. పంపేవాడిని కదా!" అన్నాను.

"ఆ ఎందుకు సార్, వేరే పనిమీద ఇక్కడికొచ్చాను. ఇస్తే తీసుకెళ్తానన్నాడు!! వాడి మొహం చెబుతోంది అందుకొరకే పరిగెత్తుకొచ్చాడని.

డబ్బిచ్చి పంపాను. నేనిచ్చిన డబ్బుతో వసూలు చేసిన వడ్డీ ఆర్.టి.సి. బస్సు ఛార్జీ రూపంలో ప్రజలకే చేరిందని తృప్తి ఫీలయ్యాను.

—కుప్పచ్చి నరేంద్ర



## అసలైన భార్యాభర్తలు

రవిచంద్, చంద్రిక ఇద్దరూ కలిసి ఫోటో దిగాలని స్టూడియోకి వెళ్లారు. ఫోటోగ్రాఫర్ చంద్రికని కుర్చీలో కూర్చోబెట్టి రవిచంద్‌ని భార్య భుజం మీద చేయి పెట్టి నిలబడమంటూ చెప్పి, యాంగిల్ కోసం తాపత్రయపడుతున్నాడు.


"ఇలా ఎందుకు" అని అడిగాడు రవిచంద్.

"నేచురల్‌గా వుంటుంది. భార్యాభర్తల్లా వుంటారు" అన్నాడు ఫోటోగ్రాఫర్.

"దాని కోసమే అయితే ఇలా లాభం లేదు. మా ఆవిణ్ని 'పోకెట్'లో చెయి పెట్టి ప్రక్కనే నిలబడమనండి! చూసీ చూడగానే అసలైన భార్యాభర్తలు అనిపిస్తుంది" అన్నాడు రవిచంద్ భార్య వైపు వోరగా కోరగా చూస్తూ.

—ధరణీప్రగడ సత్యమూర్తి


## పెండ్లికి ముందు, పెండ్లి తరువాత



అన్నిరకములైన వ్యాధులను ఇంకా నపుంసకత్వాన్ని, హస్త ప్రయోగమువలన నరాల బలహీనతకు, స్వప్న మందు వీర్యస్ఖలనము వలన బలహీనతకు (V D) గనేరియా, సిఫిలిస్, ఇంకా సంతానములేనివారు సంతానమును కలిగించుకొండి. ఈ వ్యాధులకు సుమారు ఎన్నో సంవత్సరములు అనుభవముగల డాక్టరు ఎం.హెచ్.మల్లిక్ (Govt. Regd) గారితో చికిత్స పొందవలెను. వీరి చికిత్స నుంచి వేలాది ప్రజలు రోగముల నుంచి సుఖపడినారు.

సూచనము: మీరు ఏ రోగము వున్నా పర స్థలమునుంచైనా పోస్టుద్వారా పత్రము వ్యవహరించుకొని మందులు పోస్టు పార్సిల్ ద్వారా తెప్పించుకొని ఉపయోగించుకొనవచ్చును. మీరు మీ దాంపత్య సుఖమును పొందండి.

*సంప్రతించు వేళలు: ఉదయం 9 గం.నుంచి సాయంత్రం 8గం. వరకు.*
ఆదివారం కూడా పనిచేయును.

### మల్లిక్ డిస్పెన్సరి

34/2, శ్రీ హరిరాం కాంప్లెక్స్, సాగర థియెటర్ ప్రక్కన
కెంపేగౌడ రోడ్డు బెంగుళూరు- 560 009



## తపాల్ మూలముగా చిత్రకళ!



బొమ్మలు చిత్రించుటకును
వర్ణ చిత్రములు చిత్రించు కళను అభ్యసించవలెనా
**28**సం॥లుగా మీ అభిమానానికి, శక్తి చాతుర్యానికి
పేరు ప్రసిద్ధి చెందిన "చందును విద్యాలయ"

నుండి తపాల్ మూలముగా తమిళము, ఇంగ్లీషు, మలయాళము, తెలుగు, హిందీ భాషలలో యింటి నుండే మీరు చిత్రములు వేయు సామర్థ్యం, నేర్పు చక్కగా అభ్యసించగలరు.

వివరములకు **90** పైసల స్టాంపుతోపాటు అప్లికేషన్ పంపవలసినది.

విలాసం: చందును చిత్ర విద్యాలయ
C/o చిత్రకొళను (AJ)
**179** సింగన్న వీధి, చింతాద్రిపేట, మద్రాసు-**2**.